NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2011

# TELUGU FIRST ADDITIONAL LANGUAGE: PAPER II

Time: 2 hours 70 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This paper consists of 8 pages. Please check that your paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer ALL the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2011 

పేపర్ 2

ఈ పేపర్‌లో మూడు (3) భాగములు ఉన్నాయి.
(చిన్న కథలు, నాటకము, పద్యములు)
మీరు వాటిలో ఏ రెండు భాగములయినా
తీసికొని వ్రాయండి.

## 1 వ భాగము

## నాటకము

ఈ క్రింది నాటకమునకు తగిన అర్థము మీ
సొంత మాటలలో వ్రాయండి

# ముందడుగు

* * *

పావన్ : నాయనమ్మా ! అక్క సైన్యంలో చేరుతుందట.

నాయనమ్మ : అదేం చోద్యమమ్మా ! ఆడపిల్ల సైన్యంలో చేరడం ఏమిటి ? ఎక్కడన్నా విన్నామా ?

హిమ : ఇది మీ కాలంకాదు నాయనమ్మా ! ఇప్పుడు ఆడపిల్లల్ని వాయు సైన్యంలో కూడా చేర్చుకుంటున్నారు. నేను మంచి పైలట్‌నౌతా.

నాయనమ్మ : అమ్మో ! విమానాలు నడపడమే.. భయం లేదూ.

హిమ : ఎందుకూ భయం. ఇప్పుడు నడుపుతున్న వాళ్ళంతా ఎట్లా నడుపుతున్నారనుకుంటున్నావ్. వాళ్ళకు లేని భయం నాకెందుకు ?

నాయనమ్మ : ఏమోనమ్మా , ఏ డాక్టరో, టీచరో అయితే బాగుంటుంది. కాని పైలట్ ఏమిటి ?

హిమ : అట్లా అనుకోబట్టే ఆడపిల్లలు వంటింటికి అంటుకుపోతున్నారు. ఇప్పుడు ఆడవాళ్లు చేయని పనులే లేవు. ఇంజనీర్లున్నారు, న్యాయవాదులున్నారు. జడ్జీలున్నారు. శాస్త్రవేత్తలున్నారు. వ్యవసాయం, వ్యాపారం, రాజకీయాలు. ఆడవాళ్లు పనిచేయని రంగాలే లేవు. అంతరిక్షంలోకి కూడా వెళ్తున్నారు.

పావన్ : మరి యుద్ధం కూడా చేస్తారా ?

హిమ : ఆ చేస్తాం. రుద్రమదేవి, రజియా సుల్తాన్, చాంద్‌బీబీ, ఝాన్సీ లక్ష్మీబాయి, జోన్ ఆఫ్ ఆర్క్ వీళ్లంతా యుద్ధాలు చేయలేదా.

నాయనమ్మ : అదెప్పుడో రాజులు, రాణుల కాలం లేవే.

హిమ : పూర్వకాలంలో ఆడవాళ్లదే రాజ్యమట నాయనమ్మా. ఇంట్లో పెత్తనం కూడా ఆడవాళ్లదేనట.

పావన్ : మరి ఇప్పుడు ఇంట్లో నాన్న ఎటాచెపే అటాగే జరుగుతోందిగా. ఏమన్నా అంటే ఆడవాళ్లకేం

IEB Copyright © 2011

తెలియమంటె ఎట్లా తెలుస్తుంది ?

పావన్ : ఇప్పుడు ఆడపిల్లలు కూడా చదువుకుంటున్నారుగా. మా స్కూల్లో మేమంతా కలిసే చదువుకుంటున్నాం.

హిమ : చదువుకుంటున్నారు, కాని ఇంకా వెనకబడే ఉన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుంటేగాని ఈ తెలియనితనంపోదు. అందుకే సంస్కర్తలు స్త్రీ విద్యను ప్రోత్సహించారు.

పావన్ : సంస్కర్తలా ! వాళ్లెవరు ?

హిమ : పూర్వం మనలో చాలా దురాచారాలుండేవి. తమ్ముడూ ! ఎంత ఘోరంగా ఉండేదనుకున్నావ్. చిన్నపిల్లలకు పెళ్లిళ్లు చేసేవాళ్ళు. 10, 15 రోజుల పిల్లలకు కూడా పెళ్లిళ్లు చేసేవాళ్లంటే నువ్వు నమ్మలేవు.

పావన్ : అరే. అంత చిన్న పిల్లలకు పెళ్లా !

నాయనమ్మ : నిజమే నాయనా. నా చిన్నపుడు నేనూ చూశా ఇటువంటి పెళ్ళిళ్లు.

హిమ : అంతేనా ; చిన్న బాలికలను ముసలివాళ్లకిచ్చి చేసేవాళ్లు.

పావన్ : ఎందుకక్కా ?

హిమ : ఎందుకేమిటి ? డబ్బుల కోసం. ముసలివాళ్లు డబ్బిచ్చి ఆడపిల్లల్ని కొనుక్కునేవాళ్లు. ఆ ముసలి మొగుడు చస్తే ఆజన్మాంతం అలా ఉండిపోవలసిందే. అత్తగారింట్లోనో అమ్మగారింట్లోనో చాకిరీ చేయాల్సిందే. కొన్నిచోట్ల చనిపోయిన భర్తతోపాటు భార్యను కూడా చితిమీద పెట్టి కాల్చివేసేవాళ్లు. దీన్నే సతీసహగమనం అన్నారు.

పావన్ : అమ్మో: బ్రతికుండగానే. తలచుకుంటేనే భయం వేస్తుంది.

హిమ : అట్లా భర్తతోపాటు చచ్చిపోతే స్వర్గానికెళతారని, పుణ్యం వస్తుందని చెప్పి నమ్మించారు.

పావన్ : ఇది తప్పని ఎవరూ చెప్పలేదా ?

హిమ : చెప్పారు. వాళ్లే సంస్కర్తలు. చిన్న పిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదనీ, భర్త చనిపోతే వితంతువు మళ్లీ పెళ్లి చేసుకోవచ్చునీ చెప్పారు. చచ్చిన భర్తతో పాటు భార్యను చంపడం ఘోరమైన అన్యాయమని చెప్పారు. ఆడపిల్లలు చదువుకోక పోవడంవల్లే ఈ దురాచారాలు వ్యాపించాయనీ, అందువల్ల ఆడపిల్లలంతా చదువుకోవాలనీ చెప్పారు.

పావన్ : ఎవరక్కా ఆ సంస్కర్తలు ?

హిమ : రాజా రామమోహనరాయ్, మహాత్మా జ్యోతీరావుపులే, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కందుకూరి వీరేశలింగం పంతులు ఇంకా చాలామంది స్త్రీ అభ్యుదయానికి కృషిచేశారు.

నాయనమ్మ : వీరేశలింగం పంతులుగారి సంగతి నాక్కూడా తెలుసునమ్మాయ్. ఆయన చాలా మంది వితంతువులకు మళ్లీ పెళ్లి చేయించారు. ఆడపిల్లల కోసం పాఠశాలలు పెట్టారు.

**[35]**

IEB Copyright © 2011 

## 2 వ భాగము

ఈ క్రింది "మూడు చేపలు" కథ చదివి, ఆ మూడు చేపలలో ఏ చేప ముందు చూపుతో ప్రవర్తించినదో, లేక ఏ చేప తెలివైనదో, ఎందుకో కొన్ని వాక్యములలో వ్రాయండి.

# మూడు చేపలు

ఒక మడుగున మూడు చేపలు గలవు. అందొకదాని పేరు దీర్ఘదర్శి. మఱొకదాని పేరు ప్రాప్తకాలజ్ఞుడు. వేఱొకదాని పేరు దీర్ఘసూత్రుడు. అవి ఆ మడుగున సుఖముగా కాలము గడపుచుండగా వేసవి కాలము సమీపించెను. అప్పుడు దీర్ఘదర్శి తక్కిన రెంటిని చూచి " ఈ మడువు చాల చిన్నది. వేసవి వచ్చుచున్నది. ఈ మడువు అంతయు ఇంకిపోవును. అప్పుడు మనము ఎటు పోవుటకును వీలుండదు; కనుక ఎప్పుడును ఎండిపోని పెద్ద మడువు చూచుకొని ఇప్పుడే దానిలోనికి పోవుదము" అని చెప్పెను.

ఇది విని ప్రాప్తకాలజ్ఞుడు " వేసవి వచ్చునను కొందము. అయిన నీ మడుగు ఇంకిపోవునని ఎట్లు చెప్పవచ్చును ? అట్లు గాక, ఇంకిపోవుటయే నిజమగునెడల అప్పటికేదో యుపాయము తోచక పోవునా ? ఇప్పుడు ఈ మడుగు నిండుగా ఉన్నది. ఇక ఇక్కడ నుండగూడదను నీ మాట నాకు యుక్తి యుక్తముగా కనపడుటలేదు. ఎప్పుడో కష్టము వచ్చునేమో అని ఇప్పుడు చక్కని నివాసము విడిచిపోవుట మంచిది కాదు ", అని దృఢముగా చెప్పెను.

ఇదియు విని దీర్ఘసూత్రుండు " మీ మాటలు చాల అవకతవకగా ఉన్నవి. మీ నీడను చూచుకొనియే మీరు భయపడుచున్నారు. ఈ మడుగు మహాసముద్రమువలె అపారముగా ఉన్నది. ఒకటి కాదు, వేసవులు ఒక్కమాటుగా వచ్చినను ఇది యెండిపోదు. ఇది ఎండిపోవుననుకొనుటకంటె అవివేకము లేదు. ఏదో తలచికొని దీర్ఘదర్శి భీతిల్లుచున్నాడు. చక్కగా ఆలోచించకుండ తొందరపడి ఏమియు చేయరాదు. కనుక మనము ఇప్పుడు ఇక్కడనుండి కదలుట మనకు ఎంతమాత్రమును శ్రేయస్కరము కాదు " అని చెప్పెను.

దీర్ఘదర్శికి ఈ మాటలు నచ్చలేదు. వేసవిలో ఇక్కడ ఉండుట అపాయకరము అనియే అది నిశ్చయించుకొనియెను. వెంటనే అది " మీ మాటలు వినిన చెడిపోవుట తప్పదు, మీరును వచ్చెదరా, సరియే. లేకున్న నేను వెడలిపోక మానను" అని వాటితో దృఢముగా చెప్పి బయలుదేఱెను.

IEB Copyright © 2011

మొదట అది ఆ మడుగు లోనికి నీరు వచ్చే పిల్ల కాలువలో ప్రవేశించెను. దానిలోనుండి పెద్ద కాలువలో ప్రవేశించెను. దానిలోనుండి సముద్రము వలెనున్న ఒక పెద్ద మడుగులో ప్రవేశించి అందు నిశ్చింతగా ఉండెను.

ఇంతలో వేసవి వచ్చెను. క్రమక్రమముగా ఎండలు ముదిరిపోయెను. ఒక్కొక్క చెఱువే, ఒక్కొక్క మడుగే ఎండిపోవసాగెను.

మఱి కొన్ని దినములకు వలలు పట్టుకొని వచ్చి జాలరులు ఆ మడుగు చొచ్చిరి.

తప్పించుకొనుటకు ఎంత ప్రయత్నించినను ఒక్కొక్క చేపయే వారికి దొఱికిపోవుచుండెను. దొఱకిన వానినన్నిటిని, వారు ఒక త్రాటికి గ్రుచ్చసాగిరి. అది చూచి ప్రాప్తకాలజ్ఞుడు " పెద్ద చిక్కే వచ్చినది. దీర్ఘదర్శి చెప్పిన మాట వినకపోయితిని. అయినను ఇప్పుడు అట్లు తల్లడిల్లుచు కూర్చుండుట మంచిదికాదు. ఉపాయము చూడవలెను" అని తీవ్రముగా ఆలోచింపసాగెను.

ఇంతలో చేపలు గ్రుచ్చిన త్రాడు మొలలో దోపుకొని ఊతతో నక్కడ కొకజాలరి వచ్చెను. అప్పుడు ప్రాప్తకాలజ్ఞుడు " నేనిప్పుడు ఆ త్రాటిని కరచి పట్టుకొని యుండెద. జాలరి నన్ను చూచెనేని గ్రువ్వబడిన చేపయే అనుకొనును. పిదప వాడు వెడలిపోవునపుడు మంచిమడుగు చూచి అందు ఉఱికి తప్పించుకొనియెదను" అని తలచి అట్లు చేసెను.

తప్పించుకొనుటకు ఉపాయము తోచక మిడుకు చుండగా దీర్ఘసూత్రుని ఒక జాలరివాడు పట్టుకొని తన బుట్టలో వేసికొనిపోయెను.

ఆ మడుగు నందలి చేపలు అన్నియు అయిపోగా జాలరివాండ్రు ఇండ్లకు బయలుదేఱిరి. దారిలో ఒక పెద్దకాల్వ కనబడగా వారు బురదకొట్టియున్న చేపలు కడుగుటకు అందు దిగిరి. ప్రాప్తకాలజ్ఞుడు వెంటనే ఆ త్రాటిని విడిచిపెట్టి జాలరులకు అందకుండ కాల్వలో మునిగి తప్పించుకొనియెను.

**[35]**

## ౩ వ భాగము

### 3.1 చూసిన పద్యములు

ఈ క్రింది మూడు పద్యములు చదివి వానికి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :




3.1.1 "ఉప్పు కప్పురంబు"
ఈ పద్యములను ఏ పద్యములంటారు? (3)

3.1.2 ఈ క్రింది పదములకు అర్థములు వ్రాయండి:

(a) కప్పురంబు (3)

(b) కనకంబు (3)

(c) సజ్జనుండు (3)

(d) మది (3)

IEB Copyright © 2011

3.2 చూడని పద్యములు

ఈ క్రింది పద్యములు చదివి దానికి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి:

అ. బలవంతుడు

ఆ తన కోపమె

ఇ కూరిమిగల



బలవంతుడ నాకేమని
పలువురతో నిగ్రహించి పలుకుట మేలా?
బలవంతమైన సర్పము
చలిచీమల చేత చిక్కి చావదె సుమతీ!

తన కోపమె తన శత్రువు;
తన శాంతమె తనకు రక్ష; దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము;
తన దుఃఖమె నరక మండ్రు తథ్యము సుమతీ!

కూరిమిగల దినములలో
నేరము లెన్నడును కలుగ నేరవు; మరి ఆ
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ!

ప్రశ్నలు

ఈ క్రింది పదాలకు అర్థాలు వ్రాయండి :

3.2.1 పలవురు (2)

3.2.2 నిగ్రహము (2)

3.2.3 సర్పము (2)

3.2.4 రక్ష (2)

3.2.5 తథ్యము (2)

3.2.6 శాంతము (2)

3.2.7 కూరిమి (2)

3.2.8 నేరవు (2)

3.2.9 విరసంబు (2)

3.2.10 నిక్కము (2)

**[35]**

**Total: 70 marks**

IEB Copyright © 2011